ఆ చెట్లను తొలగించండి

- పోచంపాడ్‌లో ఏపుగా పెరిగిన కోనోకార్పస్ చెట్లు
- వీటితో ఆరోగ్యానికి హానికరమంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు


పోచంపాడ్‌లో ఏపుగా పెరిగిన కోనోకార్పస్ చెట్లు

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లో ఏపుగా పెరిగిన కోనోకార్పాస్ చెట్లను తొలిగించండి అంటు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కోనో కార్పస్ చెట్లు ప్రజల ఆర్యోగానికి హానికరమని పలు మార్లు ఆరోగ్య సంస్థలు హెచ్చరించాయి. కానీ పోచంపాడ్‌లో మాత్రం ఆ చెట్లను అలానే పెంచుతున్నారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందతున్నారు. జాతీయ రహదారి 44 నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వరకు మూడు కిలోమీటర్ల మేరా రోడ్డు డివైడర్ మధ్యలో కోనో కార్పస్ చెట్లను పెంచారు. బస్టాండ్ ప్రాంతంలో, పల్లె ప్రకృతి వనంలో కూడ కోనో కార్పస్ చెట్లను పెంచారు. పోచంపాడ్ గ్రామంలో ప్రధాన వీధుల గుండా కూడ ఇవే చెట్లను పెంచారు. దీంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. ఈ మొక్కల వలన వచ్చే విత్తనాల పొడి వలన ప్రధానంగా ఆస్తమా వ్యాధి ప్రబలే అవకాశం మెండుగా ఉందని గతంలో పలు ఆరోగ్య సంస్థలు హెచ్చరించాయి. కానీ ఇవేమి ఇక్కడ అధికారులకు పట్టడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చెట్ల స్థానంలో వేరే మొక్కలు నాటి ఈ చెట్లను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

పోచంపాడ్‌లో పెంచుతున్న కోనో కార్పస్ చెట్లను వెంటనే తీసి వేయాలి. దీనివలన ప్రమాదమని చెబుతున్న ఎ వరు పట్టించుకోవడం లేదు. వెంటనే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చెట్లను తీసి వేయాలి.

– సజ్జత్ అలీ, పోచంపాడ్

వేరే మొక్కలు నాటాలి..

పోచంపాడ రోడ్డు డివైడర్ మధ్యలో ఎక్కువగా కోనో కార్పస్ చెట్ల ను నాటారు. వీటి స్థానంలో వేరే మొక్కలను నాటి ఈ చెట్లను తీసి వేయాలి. ఈ చెట్లతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది.

– నగేష్, పోచంపాడ్

రైతు భరోసా వెంటనే అందించాలి


మెండోరాలో మంత్రి నాగేశ్వర్‌రావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


రుద్రూర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

బాల్కొండ/రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు వెంటనే రైతు భరోసా అందించాలని బీఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ఖరీఫ్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసా లేదంటు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు వారు ఆదివారం మెండోరాలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. రుద్రూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ప్లకార్డులతో నిరసన చేశారు. రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్డీఎస్ఎల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


కోదండరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

బోధన్: తమ సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ (ఎన్డీఎస్ ఎల్) కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు కోరారు. ఈమేరకు వారు ఆదివారం నిజామాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసి, వినతి పత్రం అందించారు. ఫ్యాక్టరీ లేఆఫ్ నుంచి ఇప్పటి వరకు నెలసరి బకాయి వేతనాలు ఇప్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ త్వరలోనే నిర్ణయం తీసుకుని ఫ్యాక్టరీని ప్రభుత్వం అధీనంలోకి తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. యూనియన్ నాయకులు ఉపేందర్, రవి, శంకర్‌గౌడ్ ,శ్రీధర్, నర్సింలు, పాల్క స్వామి, సర్‌చంద్ ఉన్నారు.

క్లుప్తంగా

పశువులకు టీకాలు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అమ్దాపూర్ గ్రామంలో ఆదివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా మండల పశుసంవర్ధకశాఖ అధికారి లక్కం ప్రభాకర్ మాట్లాడుతూ.. పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని సూచించారు. పశు వైద్య సిబ్బంది రాజేశ్వర్, నాగార్జున, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్, చిక్లి, గొట్టిముక్కల, కొత్తపల్లి, గుంజ్లి, బొంకన్‌పల్లి, ముల్లంగి (బి), ధర్మోరా గ్రామాలలో ఆదివారం మాక్లూర్ విండో చైర్మన్ బూరోల్ల అశోక్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు కేంద్రా ల్లో రైతులు ధాన్యం విక్రయించుకోవాలని సొసైటీ చైర్మన్ బూరోల్ల అశోక్ తెలిపారు. మిగితా గ్రామాల్లో కూడ త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. నాయకులు రవిప్రకాష్, దయాకర్‌రావు, డైరెక్టర్లు గోపులక్ష్మి, ప్రసాద్ రావు, రైతులు భరత్, విఠల్, షబ్బీర్, సతీష్, బోజన్న, దారం ప్రవీణ్, చిన్‌రెడ్డి పాల్గొన్నారు.

గీత కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

రుద్రూర్: కల్లు గీత కార్మికులు తమ వృత్తి రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి అంబటి విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు. కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఆయన సంఘం జెండాను ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు వెంకట్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, పండరిగౌడ్, గంగాధర్‌గౌడ్, సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



నవీపేట: కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికల హామీలను అమలు చేయాలనే చిత్తశుద్ధి లేదన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన సీపీఎం మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత హామీలపై వరుస ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు నాయక్‌వాడీ శ్రీనివాస్, దేవేందర్ సింగ్, ఆంజనేయులు, రాజశేఖర్, రమాదేవి, మహబూబ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో సొసైటీ డైరెక్టర్ మృతి



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మల్ గ్రామానికి చెందిన అయిలాపూర్ సొసైటీ డైరెక్టర్ మహమ్మద్ హుస్సేన్(65) గుండెపోటుతో ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఆయనకు ముగ్గురు కొడుకులు ఉండగా ఇద్దరు కొడుకులు బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లారు. వారు రాగానే సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు.

రోడ్డుపై గుంత పూడ్చివేత



మోర్తాడ్: ఏర్గట్ల మండలం బట్టాపూర్ నుంచి మెండోరా మండలం వెల్కటూర్‌కు వెళ్లే దారిలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం స్వచ్ఛందంగా పూడ్చివేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి సూచన మేరకు పనులు చేసినట్లు నాయకులు భూక్యానందు, మల్లేష్ తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ రూరల్: నగరంలో ఆదివారం హిందూవాహిని ఇందూరు నగరశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంయోజక్‌గా సనాతన శ్రీకాంత్, సహ సంయోజక్‌గా గజానంద్ , సౌమ్య, విద్యాసాగర్, అభినవ్, అయాన్, ప్రముఖులుగా శ్వేత, రణధీర్, విశ్వక్, పద్మ, శైలేష్, సుధాకర్ ఎన్నికయ్యారు.

ఆధ్యాత్మికం..




ఎడపల్లిలో బోనాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న గ్రామస్తులు.. బాగేపల్లి గ్రామంలో

వైభవంగా బోనాల పండుగ

రెంజల్/ఎడపల్లి/బాల్కొండ/మాక్లూర్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో ఆదివారం ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ దేవతలకు సమర్పించారు. ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.


జానకంపేటలో..


రెంజర్లలో..

ఆలయాల్లో ఐపీఎస్ అధికారి పూజలు



నవీపేట: మండలంలోని యంచ గ్రామంలోని బీజాక్షరక్షేత్రంతో పాటు పురాతన విఠలేశ్వరాలయాన్ని ఆదివారం ఐపీఎస్ అధికారి బ్రిజేష్‌కుమార్ సందర్శించారు. ఆలయాల విశిష్టతను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. విఠలేశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే జాతర, పూజల విశేషాలను వీడీసీ ప్రతినిధులు ఆయనకు వివరించారు. బీజాక్షర క్షేత్రం వ్యవస్థాపకులు విద్యానందగిరి, మాజీ సర్పంచ్ కొట్టాల లహరి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఊర పండుగ



ఎడపల్లి: మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో ఆదివారం ఊర పండుగ ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా శుక్రవారం ముడుపు వేసిన గ్రామస్తులు ఆదివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. గ్రామంలో పాడిపంటలు, పశుసంపద, గ్రామం సుభిక్షంగా ఉండడానికి ఊర పండగ నిర్వహించడం ఆనవాయితీ అని గ్రామ పెద్దలు తెలిపారు.

చౌడేశ్వరి ఆలయంలో చీరల వేలం

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నరాత్రి ఉత్సవాల ముగింపు (పూర్ణాహుతి) ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవార్ల చీరలు వేలం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం


ఆర్మూర్‌లో నేలకొరిగిన వరిపంట


ఖాజాపూర్ గ్రామ శివారులో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/బోధన్: ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో శనివారం అర్ధరాత్రి, ఆదివారం అకాల వర్షం కురిసింది. అకస్మాత్తుగా వచ్చిన వర్షం అన్నదాతలను అతలాకుతలం చేసింది. రోడ్లపైన, కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడిసిముద్దయింది. తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కంట తడి పెట్టుకున్నారు. పల్లపు ప్రాంతాల్లో టార్పాలిన్ కప్పి ఉంచిన ధాన్యం సైతం కింద నుంచి వరద నీరు రావడంతో తడిసింది. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఆర్మూర్ పట్టణంలో వర్షం కారణంగా చేతికొచ్చిన వరి పంట నెలకొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాలూర, ఖాజాపూర్, హున్సా గ్రామాల్లో వర్షం వల్ల వరి ధాన్యం, సోయా తడిసిపోయాయి.


రుద్రూర్ శివారులో వర్షానికి తడిసిన ధాన్యం


సాలూర శివారులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు


హున్సా గ్రామ శివారులో..


పోతంగల్ మండలం జల్లాపల్లి శివారులో...


రుద్రూర్ మండలంలో..

వాహనాల తనిఖీ

మోపాల్: మండలంలో ఆదివారం ఎస్సై యాదగిరి గౌడ్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా హెల్మెట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిస్తున్న 20 మందిపై కేసులు నమోదు చేసి, వారికి రూ.2500 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	జిగ్రా (తెలుగు)=11.30, 5.40 మానాన్న సూపర్‌హీరో(తెలుగు)-2.50, మార్టిన్(తెలుగు)-9.00
స్కీన్-2 –	దేవర పార్ట్-1 (తెలుగు) - 11.15 2.50 6.25 10.00
స్కీన్-3 –	వేట్టయన్ (తెలుగు) - 11.50, 3.20, 6.50, 10.20
స్కీన్-4 –	విశ్వం (తెలుగు)- 10.00, 4.15, 10.30, జనక అయితే గనక (తెలుగు)- 1.15, 7.30,

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20, 1.20, 4.20 10.30, దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	కల్లుకంపౌండ్(తెలుగు)-10.40, జనక అయితే గనక(తెలుగు)-1.30, లవ్‌రెడ్డి (తెలుగు)-4.30, జిగ్రా(హిందీ)- 10.30
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)- 10.30 4.35 7.40 10.40, ఖడ్గం(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 10:10
	ది వైల్డ్ రోబోట్ (తెలుగు) - 1.40, 7.45, 10.15, దేవర పార్ట్-1(తెలుగు)- 4.10
స్క్రీన్-2	ది వైల్డ్ రోబోట్(తెలుగు)-10.30, విశ్వం (తెలుగు) - 1.00 7.15, జనక అయితే గనక (తెలుగు)-4.15 10.30
స్క్రీన్-3	ఇద్దరు (తెలుగు)-10.00, లవ్‌రెడ్డి (తెలుగు) - 1.00 7.30, వేట్టయన్ (తెలుగు) - 4.00, ఖడ్గం (తెలుగు) - 10.30
స్క్రీన్ -4	రివైన్డ్(తెలుగు)-10.25, వీక్షణం(తెలుగు) - 1.20, జిగ్రా(హిందీ) -4.00, వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,980		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

మాక్లూర్ కేజీబీవీ ఘటన బాధాకరం



మాక్లూర్: కేజీబీవీలో గొలుసు దొంగతనం నేపంతో బాలికను భూత వైద్యుడు వద్దకు తీసుకెళ్లి విచారించటం బాధాకర విషయమని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు నర్సింలు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘటనపై జిల్లా ఉన్నత అధికారులు విచారణ జరిపించాలన్నారు. బోడ ప్రమోద్, కట్ట నరేష్‌కుమార్‌నాయక్, వెంకట మల్లయ్య, శ్రీరామ్‌లు పాల్గొన్నారు.

ముదిరాజ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పెద్దబజార్‌లో ఆదివారం ముదిరాజ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మందుల బాలును బీజేపీ నాయకుల సత్కారించారు. జెస్సు అనిల్, పులి యుగేంధర్, దోండి ప్రకాష్, బాసెట్టి రాజ్‌కుమార్, ఉదయ్‌గౌడ్, శ్రీకాంత్‌చారి, దక్షిణమూర్తి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

రుద్రూర్: కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. 14 మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు వైద్యుడు సతీష్ తెలిపారు. సూపర్‌వైజర్ హన్మంతురావ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బోధన్/నందిపేట్/రెంజల్(బోధన్): బోధన్, నందిపేట్, రెంజల్ మండలాల్లో ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులను ఆదివారం స్థానిక నాయకులు, వీడీసీ ప్రతినిధులు సన్మానించారు.

నేడు బోధన్ కోర్టు ప్రాంగణంలో శంకుస్థాపన

బోధన్: బోధన్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తుల కోసం నిర్మించనున్న నాలుగు నివాస గృహాల (క్వార్టర్స్) పనులకు సోమవారం శంకుస్థాపన నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. వర్చువల్ పద్ధతిలో హైదరాబాద్ నుంచి హైకోర్టు న్యాయమూర్తులు సురేందర్, లక్ష్మి నర్సయ్య అలిశెట్టి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. న్యాయవాదులు కార్యక్రమానికి హజరుకావాలని కోరారు.

చర్చిలో మెడికల్ సండే



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల సీఎస్ఐ చర్చిలో ఆదివారం మెడికల్ సండేను నిర్వహించారు. పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పలువురికి ఆటల పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. దయానంద్, చర్చి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు వెంకటేశ్, ముత్యంరెడ్డి, కొత్తింటి ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిదిలోని మామిడిపల్లికి చెందిన మున్సిపల్ కార్మికురాలు వసంత అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ఆదివారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు రవి గౌడ్, సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన మారంపల్లి అశోక్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం డీసీసీ అధ్యక్షుడు తెలంగాణ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. వెంకటేశ్‌గౌడ్, ఇమ్రాన్ ఉన్నారు.

ఎల్‌వోసీ పంపిణీ

మోర్తాడ్: భీమ్‌గల్ మండలం ముచ్కూర్‌కు చెందిన ములుగు నాగరాజు వైద్య చికిత్స కోసం ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో రూ.2.50లక్షల ఎల్‌వోసీని అందించారు.

మాజీ రాష్ట్రపతికి ఘన నివాళి



వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో ఆదివారం దివంగత మాజీ రాష్ట్రపతి కే.ఆర్. నారాయణన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక అంబేడ్కర్ యూత్ సభ్యులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. యూత్ సభ్యులు గంగాధర్, రాజన్న, రవి, గంగాధర్ పాల్గొన్నారు.